# 35వ పాఠం నమాజులోని విధులు (అర్కాన్)

నమాజ్‌లో ఈ క్రింది అంశాలు విధులు. వాటిని నెరవేర్చటం తప్పనిసరి.

1. **ఖియామ్:** అంటే నమాజ్ కొరకు నిలబడటం.
2. నమాజ్ ప్రారంభించేటప్పుడు **తక్బీరె తహ్రీమా** అంటే **'అల్లాహు అక్బర్'** అని పలకటం.
3. దివ్య ఖుర్‌ఆన్ ఆరంభ సూరా **(ఫాతిహా సూరా)**ను ప్రతీ రకాత్‌లో పఠించటం.
4. **రుకూ–** తల, వీపు సమాంతరంగా ఉండేటట్లుగా వంగి చేతులతో మోకాళ్లను గట్టిగా అదిమి పట్టుకోవటం. ఆ సమయంలో చేతి వేళ్లు వెడల్పుగా ఉంచాలి.
5. **ఖౌమా –** రుకూ నుండి లేచి నిటారుగా నిలబడటం.
6. రుకూ నుండి లేచి నిలబడినప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచాలి. శరీరంలోని ఎముకలన్నీ తమ తమ స్థానాల్లోకి చేరుకోవాలి.
7. **సజ్దా–** ఏడు భాగాలను అనగా 2 చేతులు, 2 పాదాల వ్రేళ్ళు, 2 మోకాళ్ళు, ముక్కు సహితంగా నుదురును నేలకు ఆనించి సజ్దా (సాష్టాంగ ప్రణామం) చేయటం.
8. సజ్దా నుండి తలను పైకెత్తడం.
9. రెండు సజ్దాల మధ్య స్థిమితంగా కూర్చోవడం.
10. **తషహ్హుద్** వచనాలను పఠించడానికి కూర్చోవడం.
11. **తషహ్హుద్** (సాక్ష్యమిచ్చే వచనాలను) పఠించటం.

https://teluguislam.net

12. దైవప్రవక్త ముహమ్మద్(స)పై దరూద్ పఠించటం.
13. **తస్లీం– 'అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్'** అనే వచనాలతో నమాజ్‌ను ముగించటం.
14. నమాజ్‌లోని ముఖ్యాంశాలన్నింటిని ప్రశాంతంగా, నింపాదిగా నెరవేర్చటం.

పైన పేర్కొనబడిన నమాజ్‌లోని ముఖ్యాంశాలలో ఏ ఒక్కటి వదిలినా, ఏ నమాజ్‌లోని ఏ రకాత్‌లో వదిలివేస్తే ఆ రకాతును తిరిగి ఆ నమాజ్‌లోనే నెరవేర్చవలసి ఉంటుంది.

కాని **'తక్బీరె తహ్రీమా'** (నమాజ్‌ను ప్రారంభించే మొదటి తక్బీర్) మరచిపోతే మాత్రం మొత్తం నమాజ్ మళ్లీ చేయాల్సి వుంటుంది.

## మోడల్ ప్రశ్నలు

1) ఖియామ్, తక్బీరె తహ్రీమ్, రుకూ, ఖౌమ, సజ్దాహ్ ఈ పదాల వివరణ ఇవ్వండి?
2) నమాజ్‌లోని విధులు ఎన్ని? అవి ఏవి? వివరించండి.

## ఖాళీలు పూరించండి

1) ఖియామ్ అంటే.......................... కొరకు నిలబడటం.
2) తక్బీరె తహ్రీమ్ అంటే............................. అని పలకటం.
3) తషహ్హుద్ అంటే........................ వచనాలు పఠించడం.
4) తస్లీం అంటే.............................. వచనాలు పఠించడం.

https://teluguislam.net